# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 272 | బుధవారం, 09 సెప్టెంబర్ 2026 | పేజీ : 4


# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు..

## ప్రగతి పథంలో జనగామ మున్సిపాలిటీ

- మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ వెల్లడి



జనగామ పురపాలక సంఘం పరిధిలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, ఆదాయ మార్గాలను పెంచుకుంటూ, పారదర్శక పాలనతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తెలిపారు. రెవిన్యూ, పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి మున్సిపాలిటీని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె మీడియాకు వివరాలు వెల్లడించారు.

- మన చౌరాస్తా, జనగామ,


wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way




# రేవంత్ రెడ్డి కక్షసాధింపు రాజకీయం చేస్తుండు

- బీఆర్ఎస్‌ను భయపెట్టలేరు
- అక్రమ కేసులు, అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు
- ప్రజా సమస్యల కోసం సభలోనైనా.. సభ బయటైనా పోరాటమే
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు, అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్‌ను బెదిరింపులతో భయపెట్టలేరని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవెల్లి నివాసానికి వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ అగ్రనేతలు, ఎమ్మెల్యేలను హకీంపేట్ వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు నేతలను జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించిందని విమర్శించారు. కేసీఆర్ నివాసంపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా, వారిని అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలపైనే అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని మండిపడ్డారు. 22ఏ నిషేధిత జాబితా భూముల వ్యవహారంలో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని, పేదల భూములను తొలగించేందుకు 30 నుండి 50 శాతం వాటాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు.

## పోరాటం ఆగదు..

జైళ్లు, అరెస్టులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజా సమస్యల కోసం శాసనసభ లోపలైనా, వెలుపలైనా తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పల్లా తేల్చిచెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ అక్రమాలు, కక్షసాధింపు చర్యలకు తెలంగాణ ప్రజలే తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతారని పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ప్రగతి పథంలో జనగామ మున్సిపాలిటీ
- మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పురపాలక సంఘం పరిధిలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, ఆదాయ మార్గాలను పెంచుకుంటూ, పారదర్శక పాలనతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తెలిపారు. రెవిన్యూ, పారిశుధ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి మున్సిపాలిటీని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె మీడియాకు వివరాలు వెల్లడించారు.

**రెవిన్యూ పెంపు.. నిధుల ఆదా..**

మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. గతంలో చికెన్ వ్యర్థాల టెండర్ ద్వారా కేవలం ₹50 వేలు ఉన్న ఆదాయాన్ని ఏకంగా ₹17 లక్షలకు పెంచడం జరిగింది. గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆస్తి బకాయిలు రూ.19 లక్షలను వసూలు చేశాం. అక్రమ సెట్ బ్యాక్ నిబంధనలను కట్టడి చేస్తూ పార్కింగ్ సౌకర్యాలు మెరుగుపరిచి రూ.80 లక్షల వరకు ఆదాయాన్ని పెంచాం.

**ప్రజారోగ్యం.. పారిశుద్ధ్య దృష్టి**

గత పదేళ్లుగా నాణ్యత లేని మాంసం విక్రయాలపై కౌన్సిల్‌లో చర్చించి, ఫుడ్ సేఫ్టీ అధికారులతో తనిఖీలు చేపట్టాం. హోటళ్లలో నాణ్యమైన ఆహారం, దుకాణాల్లో పరిశుభ్రమైన మాంసం మాత్రమే లభించేలా చర్యలు తీసుకున్నాం.

**కోతులు, పందుల నివారణ**

ఇతర ప్రాంతాల్లో కోతిని పట్టడానికి రూ.600 ఖర్చు అవుతుంటే, మేము వ్యయాన్ని తగ్గించి రూ.200 చొప్పున దాదాపు 5,000 నుండి 6,000 కోతులను పట్టించి పట్టణం వెలుపలికి తరలించాం. అలాగే వ్యాధులకు కారణమయ్యే పందుల బెడద లేకుండా యజమానుల్లో అవగాహన కల్పించాం.

**స్వచ్ఛ ఆటోల్లో రూ.48 లక్షల ఆదా**

16 స్వచ్ఛ ఆటో వాహనాల కొనుగోలులో టెండర్ విధానం ద్వారా ఒక్కో ఆటోపై రూ.3 లక్షలు తగ్గించి, మొత్తం రూ.48 లక్షల ప్రజాధనాన్ని ఆదా చేశాం.

**కొత్త నియామకాలు..**

పదేళ్లుగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టి 54 మంది (30 మంది కార్మికులు, 20 మంది డ్రైవర్లు, 4 Electricians) కొత్త సిబ్బందిని నియమించే ప్రక్రియ ప్రారంభించాం. ఇప్పుడు ఒకే షిఫ్ట్ కాకుండా, రెండు షిఫ్టుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నాం.

**పింగ్ యార్డ్ ఆధునీకరణ**

రూ.2 కోట్ల వ్యయంతో డంపింగ్ యార్డ్‌లో ఘన వ్యర్థాల వేరుచేసే యంత్రాలు, షెడ్లు ఏర్పాటు చేస్తున్నాం. దీనికి తోడు రూ.కోటితో కొత్త JCB, స్క్రీనింగ్ యంత్రాలను కొనుగోలు చేశాం. ప్రతి వారం ప్రతి వార్డులో ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో యాంటీ లార్వల్ స్ప్రే కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నాం.

**ఇంజనీరింగ్, అభివృద్ధి పనులు..**

స్ట్రీట్ లైట్ల అంచనా వ్యయం రూ.10 లక్షలు ఉండగా, మున్సిపాలిటీ ద్వారా నేరుగా రూ.2 లక్షలకే కొనుగోలు చేసి రూ.8 లక్షలు ఆదా చేయడమే కాకుండా ప్రతి పోల్‌కు లైటు ఏర్పాటు చేశాం. వర్షాకాలంలో ఇళ్లకు ఆస్తి నష్టం జరగకుండా రూ.7 కోట్లతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నాం. యూఐడీఎఫ్ (UIDF) నిధుల ద్వారా రూ.20 కోట్లతో ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. అమృత్ పథకం ద్వారా తాగునీటి ట్యాంకుల శుద్ధీకరణ, కొత్త పైప్‌లైన్ల నిర్మాణం చేపట్టి ప్రతి గడపకూ స్వచ్ఛమైన నీరు అందిస్తున్నాం. అలాగే రూ.2 కోట్లతో సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (STP) పనులు కూడా పురోగతిలో ఉన్నాయి.

**అవినీతి రహిత సేవలు..**

బిల్డింగ్ పర్మిషన్ల కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా, పూర్తి వివరాలతో నమోదైన దరఖాస్తులకు ఒక్క రోజులోనే పర్మిషన్లు మంజూరు చేస్తున్నాం. ఆస్తి పన్ను అసెస్మెంట్‌కు సంబంధించిన ప్రతి ఫైలును ఒకే రోజులో పరిష్కరించేలా చర్యలు తీసుకున్నాం. అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో ప్రజలకు సేవలు అందిస్తున్నామని చైర్ పర్సన్ వివరించారు. జనగామ పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కౌన్సిల్, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తున్నామని చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# అక్టోబర్ 7 వరకు ఎస్ఐఆర్ గడువు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ, మన చౌరాస్తా :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR 2026) కార్యక్రమం గడువును పొడిగించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సందీప్ కుమార్ ఝూ తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలుకు ప్రజలకు మరింత అవకాశం కల్పించే లక్ష్యంతో గతంలో ఉన్న సెప్టెంబర్ 16 గడువును అక్టోబర్ 7 వరకు సవరించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

అర్హులైన పౌరులందరూ నిర్ణీత గడువులోగా కొత్త ఓటరు నమోదు, పేర్ల తొలగింపు, సవరణలు, చిరునామా మార్పుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న అనామలీస్, నోమ్యాపింగ్ ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరై తమ వివరాలను సరిచేసుకోవాలని స్పష్టం చేశారు.

సవరించిన షెడ్యూల్ వివరాలు:

- క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ: ఆగస్టు 17 నుండి అక్టోబర్ 7 వరకు
- విచారణలు, దరఖాస్తుల పరిష్కారం: ఆగస్టు 17 నుండి నవంబర్ 5 వరకు
- తుది ఓటరు జాబితా ప్రచురణ: నవంబర్ 9

ఈ సవరించిన షెడ్యూల్‌ను జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ERO), AERO లు, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు (BLO) పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని సూచించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పింపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** పేద ప్రజలను ఆపదకాలంలో ఆదుకోవడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకొని జనగామ పట్టణానికి చెందిన జి. నర్సయ్య, బడికే రేవతి, నంద్యాల సత్యనారాయణ, కోలా శ్రీలత, తెరల లక్ష్మితో పాటు బచ్చన్నపేట మండలానికి చెందిన ఇ. వెంకయ్య, టి. శిరీష, జి. రేణుకలకు మొత్తం రూ. 4,02,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నిధి కింద పేద ప్రజలకు, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు గౌడ్, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి మసూద్, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ కార్యదర్శి కళ్యాణం చంద్రమౌళి, సీనియర్ నాయకులు బడికే కృష్ణస్వామి, చలపతి రెడ్డి, బృంగి సురేందర్, దేవరకొండ రమేష్, ఆరేళ్ల విజయ్, నరేష్, రఘు గౌడ్, హరీష్, విక్రమ్ పాల్గొన్నారు.





# నిర్మాల రాములుకు ఎమ్మార్పీఎస్ నేతల సత్కారం

**జనగామ, మన చౌరాస్తా :** ఉపాధ్యాయుడిగా సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన నిర్మాల రాములును ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన నివాసానికి చేరుకుని, శాలువాలు, పూలమాలలతో ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర మరవలేనిదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో రాములు అందించిన సేవలు అభినందనీయమని నాయకులు కొనియాడారు. తన రిటైర్మెంట్ సందర్భంగా ఇంటికి వచ్చి ఆదరించి, అభిమానంతో సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నిర్మాల రాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 'ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి'



**నర్మెట, మన చౌరాస్తా :** గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచులకు ఉన్న చెక్ పవర్‌ను తక్షణమే రద్దు చేసి, పరిపాలనలో సర్పంచులకే పూర్తి అధికారాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జనగామ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు జనగామ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, నర్మెట్ట సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధి, సర్పంచుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన మరియు వినతిపత్ర సమర్పణ కార్యక్రమానికి జనగామ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై, సర్పంచుల ఐక్యతను చాటి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# జనగామ మున్సిపల్ కౌన్సిల్ భేటీ

- 43 ఎజెండా అంశాలకు ఆమోదం
- 18వ వార్డు కౌన్సిలర్ గోపగోని సుగుణాకర్‌పై సస్పెన్షన్ వేటు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పురపాలక సంఘ కాన్ఫరెన్స్ హాల్‌లో చైర్‌పర్సన్ కడకంచి బాలమణి అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన మొత్తం 44 ఎజెండా అంశాలలో 43 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలపగా, 1 అంశాన్ని తిరస్కరించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సి.సి. రోడ్ ప్యాచ్ వర్కులు, నీటి సరఫరా లీకేజీల అరికట్టుట, మోటార్ల రిపేర్లు, వీధి దీపాలు, దసరా, బతుకమ్మ పండుగల నిర్వహణ, అవుట్‌సోర్సింగ్ వర్కర్లకు ప్రమాద భీమా, నెహ్రూపార్క్ జంక్షన్ అభివృద్ధి, డ్రైనేజీలపై అక్రమణా తొలగింపు, అనుమతి లేని ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు తదితర అభివృద్ధి పనులకు సమావేశంలో ఆమోదం లభించింది.



కౌన్సిలర్ గోపగాని సుగుణాకర్ సస్పెన్షన్..

మున్సిపల్ కౌన్సిలర్స్ వాట్సాప్ గ్రూప్‌లో చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్‌పై అనుచిత, అభ్యంతరకర భాష ఉపయోగించినందున 18వ వార్డు కౌన్సిలర్ గోపగాని సుగుణాకర్‌ను తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం 8వ కౌన్సిల్ సమావేశం వరకు సస్పెండ్ చేస్తూ చైర్ పర్సన్ ఉత్తర్వులు జారీ చేశారు. వివరణ ఇచ్చేందుకు తగిన అవకాశం కల్పించినా, సమావేశానికి ఆటంకం కలిగిస్తూ ప్రవర్తన మార్చుకోకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. రాజశేఖర్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 13న జనగామ జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న (ఆదివారం) ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. జనగామలోని మైనార్టీ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో (గీతాంజలి స్కూల్ పక్కన) జూనియర్ బాలురు, జూనియర్ బాలికలు, సబ్‌జూనియర్ బాలికల విభాగాల్లో ఈ ఎంపికలు జరుగుతాయి. ఈ ఎంపికల్లో ప్రతిభ చాటిన బాలురు, సబ్‌జూనియర్ బాలికల జట్లు ఈ నెల 26 నుంచి 29 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగే అంతర్ జిల్లా పోటీల్లో జనగామ తరుపున ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాగే ఎంపికైన జూనియర్ బాలికల జట్టు అక్టోబర్ 9 నుంచి 11 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుంది.

**అర్హతలు..**

**జూనియర్ బాలురు :** 75 కిలోల లోపు బరువు (05-11-2006 తర్వాత జన్మించి ఉండాలి).

**జూనియర్ బాలికలు :** 65 కిలోల లోపు బరువు.

సబ్‌జూనియర్ బాలికలు: 55 కిలోల లోపు బరువు (13-12-2010 తర్వాత జన్మించి ఉండాలి).

ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, 10వ తరగతి మెమో జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని, పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య కోరారు. వివరాలకు 8179650006, 9391549744 ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.



# డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు సత్కారం

**జనగామ, మన చౌరాస్తా :** కేంద్ర ప్రభుత్వం ద్వారా ఐపీఎస్ (IPS) హోదా పొందిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను జనగామలోని ఆయన కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ.. రాజమహేంద్ర నాయక్ నిబద్ధత, మానవతా దృక్పథం కలిగిన అధికారి అని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తక్షణం స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఆయనకు ఐపీఎస్ హోదా లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మార్పీఎస్ మరియు మందకృష్ణ మాదిగ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ మాదిగ, నాయకులు ఇనుముల నరసయ్య, సందెన రవీందర్, పైసా రాజశేఖర్, బొట్ల మహేష్, గువ్వల రవి, బక్క మారయ్య, దండు ఉమేష్, కట్ల ప్రశాంత్, జెరిపోతుల రఘు, ద్యైద సందీప్, చిటూరి సతీష్, వినయ్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ మధును పదవి నుంచి

# బర్తరఫ్ చేయాలి

**జనగామ, మన చౌరాస్తా** : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తల్లిని దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా



మధును తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని దళిత రత్న, మాదిగ మేధావుల ఫోరం జనగామ జిల్లా కోఆర్డినేటర్ యాసారపు కరుణాకర్ డిమాండ్ చేశారు. తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించడంతో పాటు ఆయనను జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని కోరారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆయన దిశానిర్దేశంలోనే ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. కేసీఆర్ మొదటి నుంచీ దళితులను మోసం చేస్తున్నారని, ఇప్పటికైనా తన పార్టీ నాయకుల్లోని విష సంస్కృతిని అరికట్టకపోతే ప్రజలు బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయడం ఖాయమని హెచ్చరించారు.

### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు

# రంగు బాలలక్ష్మికి డాక్టరేట్

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు, బీసీ సంక్షేమ సంఘం నేత రంగు బాలలక్ష్మి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ (Ph.D) పట్టా అందుకున్నారు. మంగళవారం ఓయూలో నిర్వహించిన 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా



ఆమె ఈ పట్టాను స్వీకరించారు. "తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతపై సామాజిక చట్టపరమైన అధ్యయనం" అనే అంశంపై ఆమె ఈ పరిశోధన చేశారు. రాజకీయాల్లోకి వచ్చే మహిళల నేపథ్యం, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచే చట్టాలువాటి అమలు తీరుపై సుదీర్ఘ అధ్యయనం నిర్వహించారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెరిగి నిర్ణయాధికారాల్లో భాగస్వాములైనప్పుడే సమాజంలో ఆశించిన మార్పు వస్తుందని ఈ సందర్భంగా బాలలక్ష్మి పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించిన ఆమెకు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత

- బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌కు గాయాలు
- పరామర్శించిన రామచంద్రరావు

**హైదరాబాద్/జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ క్రమంలో పోలీసులు, కార్యకర్తల మధ్య జరిగిన తోపులాటలో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను లక్డీకాపూల్‌లోని శ్రీకర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆసుపత్రికి చేరుకుని సౌడ రమేష్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు,



మాజీ మంత్రి గుండె విజయరామారావు, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, పిట్టల సత్యం, పెద్దోజు జగదీష్, దూసరి శివకృష్ణ, గంటె ఉపేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జీవన జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పురస్కారం అందుకున్న నెల్లుట్ల రవీందర్ రావు

**జనగామ, మన చౌరాస్తా :** పద్యనాటక రంగానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడమే లక్ష్యంగా అవిశ్రాంతంగా కృషి చేస్తోన్న ప్రముఖ సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్ రావు కు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. మంగళవారం 'రుద్ర శివ సాంస్కృతిక సంస్థ' నెల్లుట్ల ఫౌండేషన్‌ను ప్రతిష్టాత్మక జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసి హైదరాబాద్ త్యాగరాయగానసభలో ఘనంగా ప్రదానం చేశారు. రుద్ర శివ సాంస్కృతిక సంస్థ చైర్మన్ శివనారాయణ పర్యవేక్షణలో ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కళలు, సంస్కృతి పరిరక్షణకు రవీందర్ రావు చేస్తున్న నిరంతర కృషికి గానూ ఈ పురస్కారం అందజేశామని నిర్వాహకులు ప్రకటించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ అసెంబ్లీ



సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డి మాట్లాడుతూ.. మరుగున పడిపోతున్న పద్యనాటక కళను, తెలుగు సంస్కృతిని కాపాడుకోవడానికి నెల్లుట్ల ఫౌండేషన్ చేస్తున్న సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. రవీందర్ రావు లాంటి నిరుపమాన కృషి కలిగిన వ్యక్తుల వల్లే సమాజంలో కళలు సజీవంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ యజ్ఞశ్రీ, శ్రీమతి అపర్ణశ్రీ గంగసాని రంజిత్ రెడ్డి , గుడికందుల కృష్ణ సోమేశ్వర్ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

# వృద్ధుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## డాక్టర్ లవకుమార్ రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా** : వృద్ధుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తో పని చేస్తున్నదని, ఇందులో భాగమే ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ల నిర్వహణ అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ చైర్మన్ డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సౌజన్యం తో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో మంగళవారం ఉదయం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్ష శిబిరం, అవగాహన సదస్సు లో పాల్గొని ప్రసంగించారు. ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్, జనగామ సూపరింటెండెంట్ కన్న పరశురాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక వయోవృద్ధులు ప్రభుత్వం కల్పిస్తున్నసౌకర్యాలను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు.

**షుగర్ ఉన్న వారు జాగ్రత్త : డా. నాగూర్**

గుండె సంబంధిత వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ ప్రత్యేకించి మధుమేహం ఉన్న వారు అప్రమత్తంగా ఉండడం అనివార్యమని గుండె జబ్బుల ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ. నాగూర్ అన్నారు. ఆయన ఈ రోజు శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్, బి పి వ్యాధి గ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ నిర్ణీత నియమం ప్రకారం నిద్రపోవాలని సూచించారు. ప్రతి మనిషికి గుండె సక్రమంగా పని చేసినపుడే ఆరోగ్యం గా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. సభాధ్యక్షుడు ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు మాట్లాడుతూ వయో వృద్ధుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సెంటర్ లో వృద్ధుల సౌకర్యార్థం దిన పత్రికలు, టివి సౌకర్యం, గ్రంధాలయం, క్యారమ్, చెస్, టేబుల్ టెన్నీస్ సౌకర్యం కలదని ప్రతి రోజు ఉదయం 9 గం. ల నుండి సా 5 గం ల వరకు సెంటర్ తెరిచి ఉంటుందని తెలిపారు. ఈ రోజు శిబిరంలో పాల్గొని లబ్ది పొందిన 72 మంది లబ్దిదారులు వారికి బి పి, ఇ సి జి, 2డి ఇకో పరీక్షలు నిర్వహించి సేవలందించిన ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్ వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ శిబిరంలో ఎండోక్రైనాలజిస్ట్ డా. సుదీప్, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, కె. శ్రవణ్, క్లబ్ కోశాధికారి బి . వీరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి ప్రభాకర్ రావు, గాదె క్యాతరిన్, పజ్జూరి గోపయ్య, క్రిష్ణ జీవన్ బజాజ్, లయన్స్ నాయకులు నాగబండి రవీందర్, ఏ . మహేశ్వర్, ఎల్. శంకరలింగం, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభావంతులకు వాసవి క్లబ్ ప్రోత్సాహకాలు

**లింగాలఘణపురం, మన చౌరాస్తా** : వాసవి క్లబ్ లింగాల ఘనపూర్ ఆధ్వర్యంలో, రీజియన్ చైర్‌పర్సన్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా కుందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. గత విద్యాసంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షుడు దారం అశోక్ సొంత నిధులతో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. బిట్ల రవిశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ వైస్ గవర్నర్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, రీజియన్ చైర్‌పర్సన్ డాక్టర్ మాదంశెట్టి వరూధిని, జోన్ చైర్మన్ పడకంటి రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ లింగాల ఘనపూర్ అధ్యక్షుడు గోడిశాల శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దేవునూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి గాదె రమేష్, సభ్యులు దారం సంతోష్, దారం కిషోర్, వల్లాల శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# శిశువు మృతిపై అనుమానాలు

## ఎంసీహెచ్ ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

**జనగామ, మన చౌరాస్తా** : జనగామ చంపక్ హిల్స్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో (MCH) ప్రసవం అనంతరం పసికందు మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. వైద్యుల నిర్లక్ష్యం, వైఖరిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధితుల వివరాల ప్రకారం.. పట్టణంలోని వీవర్స్ కాలనీకి చెందిన శ్రావణి అనే గర్భిణి సోమవారం ఉదయం ఎంసీహెచ్ ఆసుపత్రిలో చేరగా, వైద్యులు సిజేరియన్ చేసి బాబును బయటకు తీశారు. అయితే, పుట్టిన బాబుకు గుండె స్పందన తక్కువగా ఉందనే కారణంతో సిబ్బంది అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఎంజీఎం (MGM) ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బాబు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంతో అంత్యక్రియలు పూర్తి చేశారు.



**సీసీ ఫుటేజీ చూపించాలని డిమాండ్**

బాగా ఉన్న బాబును కాస్తా శవంగా మార్చారని, అసలు బాబు జన్మించిన సమయంలో తమకు సరిగ్గా చూపించలేదని బంధువులు ఆరోపించారు. బాబును మార్చి ఉంటారనే బలమైన అనుమానం ఉందని, ఆసుపత్రిలోని సీసీటీవీ (CCTV) ఫుటేజీని వెంటనే తమకు చూపించి నిజానిజాలు బయటపెట్టాలని ఆసుపత్రి వర్గాలను డిమాండ్ చేశారు. బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టారు.



# ఆశిష్‌ను పరామర్శించిన ప్రముఖులు

**జనగామ, మన చౌరాస్తా** : జనగామ 10TV ప్రతినిధి మాచర్ల ఆశిష్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో కన్నుమూసిన నేపథ్యంలో, వారి నివాసానికి వెళ్లిన పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆశిష్ కుటుంబాన్ని పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్, కౌన్సిలర్లు రామగళ్ల విజయ్, కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, భరద్వాజ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా నాయకులు భరోసా ఇచ్చారు.

# పోలీసుల ప్రవర్తన సిగ్గుచేటు : బీఆర్ఎస్




**జనగామ, మన చౌరాస్తా** : మాజీ మంత్రులు సబిత ఇంద్రా రెడ్డి, సునీతలక్ష్మా రెడ్డిలకు జరిగిన అవమానం తెలంగాణ మహిళల ఆత్మగౌరవంపై దాడి అని బీఆర్ఎస్ మహిళా నాయకులు అన్నారు. జనగామ చౌరస్తాలో వారు పోలీస్ ల వైఖరిని నిరసిస్తూ ధర్నా చేపట్టి పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. ఈనెల 7 న అసెంబ్లీ ఎదుట నిరసనను తెలియజేయడానికి వచ్చిన బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు బాధ కరమని అన్నారు. అడ్డుకునే పేరుతో వారి చీర లాగుతూ, జుట్టు పట్టుకుని ఈడ్చే స్థాయికి పోలీసులు దిగజారడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని మండిపడ్డారు. ఎమ్మెల్యేలపై దురుసుగా వ్యవహరించిన పోలీసులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ది లింగం, మాజీ కౌన్సిలర్లు గాడిపల్లి ప్రేమలత రెడ్డి, వాంకుడోత్ అనిత, పేర్ని స్వరూప పాల్గొన్నారు.


Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**